నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శుక్రవారం 8 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 8, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 8

# క్యాబినెట్‌లోకి సీతక్క, సురేఖ

## ఓరుగల్లు నుంచి మంత్రులుగా ఇద్దరు ఆడబిడ్డలు

- ములుగు ఎమ్మెల్యే సీతక్క, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖను వరించిన పదవులు
- మంథని నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు చోటు
- హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌కు అవకాశం
- శాఖల కేటాయింపులో రాని స్పష్టత

రాష్ట్ర ప్రభుత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు రెండు మంత్రి పదవులు దక్కాయి. తొలిసారిగా ఇద్దరు మహిళలు ఉమ్మడి జిల్లా నుంచి మంత్రులయ్యారు. ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ(సీతక్క), వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భాగంగా ఉన్న మంథని నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, హనుమకొండ జిల్లాలో భాగంగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పొన్నం ప్రభాకర్‌కు మంత్రిగా అవకాశం దక్కింది. కాగా ఎవరికి ఏ శాఖలు కేటాయించాలన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. హనుమకొండ, భూపాలపల్లి జిల్లాల పరిధితో కలిపి మొత్తంగా నలుగురు మంత్రులు ఉమ్మడి జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

*- వరంగల్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- మధ్య పేజీలో











'మేడారం' పనులపై

## పీవో సమావేశం

- గుర్తించిన పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి
- టెండర్ల ప్రక్రియపై దృష్టి సారించాలి
- ఏటూరునాగారం ఐటీడీఏ పీవో అంకిత్
- హాజరైన ఇంజినీరింగ్, ఇతర శాఖల అధికారులు

8

# ముంచిన మిగ్‌జాం

- మధ్య పేజీలో

మిగ్‌జాం తుఫాన్ రైతులను నిండా ముంచింది. తుఫాను కారణంగా మూడు రోజుల నుంచి మబ్బులు కమ్ముకోవడంతో పాటు ముసురు, అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పంటలను తీవ్రంగా నష్టపరిచాయి. కోతకు వచ్చిన వరి ఇంకా నీళ్లలోనే ఉండగా, పత్తి పంట నల్లబారింది. మిరప తోటల్లోకి నీరు చేరి వివిధ చీడపీడలు ఆశించే ప్రమాదం పొంచిఉన్నది. కాగా వివిధ ప్రాంతాల్లో దెబ్బ తిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు గురువారం పరిశీలించారు.

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 7*

- ఇంకా నీళ్లలోనే పంటలు
- ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతుల అగచాట్లు
- పలుచోట్ల నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు
- నల్లబారిన పత్తి.. రైతుల ఆందోళన



ములుగు జిల్లా మంగపేట మండలం కత్తిగూడెం శివారులో ఈదురు గాలులతో కూడిన వర్షానికి రాలిన మిర్చి

# ఒకటే ఇగం

- మిగ్‌జాం తుఫాన్ ఎఫెక్ట్
- కమ్ముకున్న మబ్బులు.. కొరికేస్తున్న చలిగాలులు
- గజగజ వణుకుతున్న ప్రజలు
- స్వెటర్లు, జర్కిన్ల కోసం పరుగులు
- సందడిగా ఉన్నివస్త్ర దుకాణాలు

- మధ్య పేజీలో





హనుమకొండలో స్వెటర్ దుకాణాలు